వాడివేడిగా..

- అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ
- సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో దద్దరిల్లిన సభ

03

నాలుగేళ్లలో మెట్రో పూర్తిచేస్తాం

- అక్బరుద్దీన్‌కు మాట ఇస్తున్నా..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

02

www.aksharadarbar.com
శనివారం 27, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :148 | పేజీలు : 04 | వెల : 05

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో టెన్షన్ వాతావరణం అలుముకుంది. వారోత్సవాల నిర్వహణకు మావోయిస్టులు, అడ్డుకునేందుకు పోలీసులు ఎవరికి వారే తమ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. ప్రధానంగా తమకు పట్టు ఉన్న ప్రాంతాల్లో సంస్మరణ వారోత్సవాలు జరపడం ద్వారా తమ ఉనికిని చాటుకోవాలనే పట్టుదలతో మావోయిస్టులు ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఎలాగైనా సంస్మరణ వారోత్సవాలు నిర్వహించకుండా మావోయిస్టులను కట్టడి చేయాలనే లక్ష్యంతో పోలీసులు ముందు జాగ్రత్తలు చేపట్టారు. మావోయిస్టు పార్టీ ఏటా జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేది వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా తమ ప్రభావిత ప్రాంతాల్లో సభలు, సమావేశాల నిర్వహణ, విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించటం, అమరులను స్మరిస్తూ కళా ప్రదర్శనలు, అమరవీరుల స్మారకార్థం స్మారక స్తూపాలను ఏర్పాటు చేయడం వంటివి చేస్తున్నారు. ప్రధానంగా దట్టమైన అటవీ ప్రాంతంలో నిర్వహించే సంస్మరణ సభలకు జనాలను తరలిస్తున్నారు. చివరిసారి గత ఏడాది మావోయిస్టు పార్టీ ఛత్తీస్ గడ్ దండకారణ్యంలో సంస్మరణ సమావేశాలు నిర్వహించిన స్థలాలను ఆ తర్వాత పోలీసులు గుర్తించారు. తెలంగాణ, చత్తీస్ గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో అమరవీరులను స్మరిస్తూ ముద్రించిన కరపత్రాలు, బ్యానర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

–అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

టెన్షన్.. టెన్షన్!

- ఆగస్టు 3 వరకు జరుపుకోవాలని మావోల పిలుపు
- ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తమైన పోలీసులు
- తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా
- అడవుల్లో కూంబింగ్, మైదాన ప్రాంతాల్లో తనిఖీలు విస్తృతం
- అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ

02

రేపటి నుంచి మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు

- పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సమరం
- సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో సర్పంచ్ ఎన్నికలు !
- మరికొద్ది రోజుల్లోనే ఎన్నికల షెడ్యూల్
- ఆగస్టు మొదటి వారంలోగా కొత్త ఓటరు జాబితా
- పంచాయతీ రాజ్ ఎన్నికలు, కార్యాచరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తిచేయాలంటూ అధికారులకు ఆదేశం
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 వేలకుపైగా గ్రామ పంచాయతీలు
- సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు..

ఉత్కంఠకు తెర !

ఉత్కంఠకు తెరపడింది. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది. రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు చేయకుండా పాత రిజర్వేషన్లే కొనసాగనున్నాయి. రిజర్వేషన్లలో మార్పులు చేర్పుల వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తడంతో పాటు ఎన్నికల ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని 2019లోని రిజర్వేషన్లనే యథావిధిగా కొనసాగించేందుకు సీఎం రేవంత్ మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మరికొద్ది రోజుల్లోనే సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. ఈ ఏడాది మేలో పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. అయితే.. ఇప్పుడు అందరి దృష్టి ఇక స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

03

చీమ చిటుక్కుమన్నా కరెంట్ కట్

- కాటారం మండలంలో వేధిస్తున్న విద్యుత్ కోతలు
- పనుల పేరిట తరచూ సరఫరా నిలిపివేస్తున్న అధికారులు
- ట్రాన్స్ కో తీరుపై సర్వత్రా విమర్శలు

05

గుండెల్లో గోదారి

- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక
- 53 అడుగులకు చేరిన నీటిమట్టం

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- ఆగస్టు 3 వరకు జరుపుకోవాలని మావోల పిలుపు
- ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తమైన పోలీసులు
- తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా
- అడవుల్లో కూంబింగ్, మైదాన ప్రాంతాల్లో తనిఖీలు విస్తృతం
- అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ

టెన్షన్.. టెన్షన్!

రేపటి నుంచి మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో టెన్షన్ వాతావరణం అలముకుంది. వారోత్సవాల నిర్వహణకు మావోయిస్టులు, అడ్డుకునేందుకు పోలీసులు ఎవరికి వారే తమ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. ప్రధానంగా తమకు పట్టు ఉన్న ప్రాంతాల్లో సంస్మరణ వారోత్సవాలు జరపడం ద్వారా తమ ఉనికిని చాటుకోవాలనే పట్టుదలతో మావోయిస్టులు ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఎలాగైనా సంస్మరణ వారోత్సవాలు నిర్వహించకుండా మావోయిస్టులను కట్టడి చేయాలనే లక్ష్యంతో పోలీసులు ముందు జాగ్రత్తలు చేపట్టారు. మావోయిస్టు పార్టీ ఏటా జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేది వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా తమ ప్రభావిత ప్రాంతాల్లో సభలు, సమావేశాల నిర్వహణ, విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించటం, అమరులను స్మరిస్తూ కళా ప్రదర్శనలు, అమరవీరుల స్మారకార్థం స్మారక స్థూపాలను ఏర్పాటు చేయడం వంటివి చేస్తున్నారు. ముఖ్యంగా దట్టమైన అటవీ ప్రాంతంలో నిర్వహించే సంస్మరణ సభలకు జనాలను తరలిస్తున్నారు. చివరిసారి గత ఏడాది మావోయిస్టు పార్టీ ఛత్తీస్ గడ్ దండకారణ్యంలో సంస్మరణ సమావేశాలు నిర్వహించిన స్థలాలను ఆ తర్వాత పోలీసులు గుర్తించారు. తెలంగాణ, ఛత్తీస్ గడ్ సరిహద్దు ప్రాంతాల్లో అమరవీరులను స్మరిస్తూ ముద్రించిన కరపత్రాలు, బ్యానర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

- ఈసారి ముందునుంచే

ఈ ఏడాది కూడా సంస్మరణ వారోత్సవాల నిర్వహణ కోసం మావోయిస్టులు ముందు నుంచే ఏర్పాట్లలో ఉన్నారు. ఈ క్రమంలో సంస్మరణ వారోత్సవాలు జూలై 28 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు జరుపుకోవాలని మావోయిస్టు పార్టీ కొద్ది రోజుల క్రితం ప్రజలను కోరుతూ ప్రకటనలు విడుదల చేసింది. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న తమ శాఖ అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. తెలంగాణ, ఛత్తీస్ గడ్, మహారాష్ట్ర సరిహద్దులోని తెలంగాణ ప్రాంతాల్లో నిఘా పెంచారు. అడవుల్లో మావోయిస్టుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టుల వారోత్సవాలు ముగిసేవరకు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించవద్దని ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నేతలకు కొందరికి సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తాజాగా తాజాగా మూడు రోజుల క్రితం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సరిహద్దులోని దామెర తోగు అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ మరింత ఉధృత ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఎన్ కౌంటర్ లో భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన మావోయిస్టు అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందాడు. సంస్మరణ వారోత్సవాల ప్రారంభం కావడానికి ముందు ఈ ఎన్ కౌంటర్ జరగడం, ఇందులో భూపాలపల్లి జిల్లా వాసి మరణించడంతో వాతావరణం మరింత వేడెక్కింది. కొద్ది నెలల నుంచి ఛత్తీస్ గడ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో భూపాలపల్లి జిల్లాకు చెందిన ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. దీంతో తెలంగాణలోని తమకు పట్టు ఉన్న ప్రాంతాల్లో కూడా ఈసారి మావోయిస్టులు సంస్మరణ వారోత్సవాలు జరపవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గాలింపు చర్యలను పెంచారు. అడవులను జల్లెడ పడుతున్నారు. ఆదివారం నుంచి మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం కానుండటంతో ఉత్కంఠ పరిస్థితి చోటుచేసుకుంది.

నాలుగేళ్లలో మెట్రో పూర్తిచేస్తాం

- అక్బరుద్దీన్ కు మాట ఇస్తున్నా..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందించారు. పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదని.. అది ఒరిజినల్ సిటీ అని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్ సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాతబస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. అక్బరుద్దీన్‌కు మాట ఇస్తున్నా.. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మెట్రో ప్రాజెక్టు పూర్తిచేసి వచ్చే ఎన్నికల్లో అదే మెట్రో రైలులో పాతబస్తీకి వచ్చి ఓట్లు అడుగుతానని సీఎం అన్నారు.

సింగరేణి గనుల్లో పేలుళ్లపై కలెక్టర్ సమీక్ష

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గుర్రంపేట ఎస్సి కాలనీలో సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు పరిశీలనకు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, సింగరేణి అధికారులతో గుర్రంపేట గ్రామంలో సింగరేణి సంస్థ ఉపరితల గని వల్ల ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, వ్యవసాయ శాఖ, పంచాయతి అధికారి, పరిశ్రమల శాఖ జిఎం, కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాఖ, ఆర్డిఓ ఎంపిడిఓ, ఆర్డీఓ, ఎంపిడిఓలతో కమిటీ ఏర్పాటు చేశామని, అట్టి కమిటీ గ్రామంలో పర్యటించి 15 రోజుల్లో నివేదిక అందచేయాలని ఆదేశించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు ఎస్సి కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఉపరితల గని వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయభ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ ప్రభావంతో ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి కమిటీ పూర్తి నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్లు ఆన్..

- కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభం
- ఇటీవలే బీఆర్ఎస్ టీం పర్యటన

అక్షరదర్బార్, భూపాలపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ –2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు శనివారం మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు వెల్లడించా రు. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్‌హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలి స్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాళేశ్వరం ప్రాజెక్టులోని మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయవడం లేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇటీవలే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం ప్రాజెక్టును సందర్శించింది. నీళ్లు ఎత్తిపోయకుంటే 50 వేల రైతులతో కలిసి తామే గేట్లు ఎత్తుతామని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు డెడ్ లైన్ విధించారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ –2లో అధికారులు ఎత్తిపోతలను ప్రారంభించడం గమనార్హం.



ఉత్కంఠకు తెర !

పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సమరం

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

ఉత్కంఠకు తెరపడింది. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది. రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు చేయకుండా పాత రిజర్వేషన్లే కొనసాగనున్నాయి. రిజర్వేషన్లలో మార్పులు చేర్పుల వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తడంతోపాటు ఎన్నికల ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని 2019లోని రిజర్వేషన్లనే యథావిధిగా కొనసాగించేందుకు సీఎం రేవంత్ మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మరికొద్ది రోజుల్లోనే సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. ఈ ఏడాది మేలో పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. అయితే.. ఇప్పుడు అందరి దృష్టి ఇక స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది.

వీలైనంత త్వరగా..

రాష్ట్రంలో ఆగస్టు 15తో రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తి కానుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన రైతు రుణ మాఫీ పథకం కలిసి వచ్చే అంశంగా రేవంత్ భావిస్తున్నారు. రైతు రుణమాఫీతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ మరింత పెరిగిందని, దీన్ని అనుకూలంగా మల్చుకొని స్థానిక ఎన్నికలకు వెళ్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందుకే వీలైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో, అన్నీ అనుకూలిస్తే ఆగస్టు చివరి నాటికే పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చట్టాన్ని చేశారు. సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు 10 సంవత్సరాలకు వర్తించేలా ఏర్పాటుచేశారు. ఈసారి కూడా ఇవే రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

పాత రిజర్వేషన్లే..

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 వేలకుపైగా గ్రామ పంచాయతీలున్నాయి. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు పూర్తవుతోంది. ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా రాష్ట్రంలో సాధ్యమైనంత తొందరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ సైతం నిర్దిష్ట గడువులోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఎన్నికలు, కార్యాచరణపై శుక్రవారం సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికారులతో చర్చించారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పంచాయతీ ఎన్నికలు జరపాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

- సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో సర్పంచ్ ఎన్నికలు !
- మరికొద్ది రోజుల్లోనే ఎన్నికల షెడ్యూల్
- ఆగస్టు మొదటి వారంలోగా కొత్త ఓటరు జాబితా..
- పంచాయతీ రాజ్ ఎన్నికలు, కార్యాచరణపై
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తిచేయాలంటూ అధికారులకు ఆదేశం
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 వేలకుపైగా జీపీలు..
- సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు..



ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ, అక్షరదర్బార్: డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు, సిబ్బంది వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్, పెట్రో కార్ పోలీస్ అధికారులతో శనివారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్దేశించిన సమయంల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. అలాగే రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా ఉంచాలని, ముఖ్యంగా పెట్రోకార్, బ్లూకోల్ట్స్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రజలతో సున్నితంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకరావాలని, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ఉంటాయని సీపీ తెలిపారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు తిరుమల్, నందిరాం నాయక్, నర్సయ్య, భీంశర్మ, పార్థసారధి, జనార్ధన్ రెడ్డితో పాటు, ఐటీ కోర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాలకు చెందిన ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

వాడివేడిగా..

- అసెంబ్లీలో బడ్జెట్ పై రసవత్తర చర్చ
- సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో దద్దరిల్లిన సభ

అక్షర దర్బార్,హైదరాబాద్: శాసనసభలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడివేడిగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఒకవైపు.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పులను ఎత్తిచూపారు. గురువారం ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడంతో దానిపై సభ్యులు అధ్యయనం చేసేందుకు శుక్రవారం సెలవు ఇచ్చారు. ఈక్రమంలోనే శనివారం ఉదయం 10 గంటలకు శాసనసభ, శాసన మండలి సమావేశమైంది. ఉభయ సభల్లో బడ్జెట్ పద్దుపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది.

బీర్లు, లిక్కర్ ధరలు పెంచబోతున్నారు..

2024-25 బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్సైజ్ అంశంపై తీవ్రంగా స్పందించారు. బీర్లు, లిక్కర్ ధరలు రాబోయే రోజుల్లో భారీగా పెంచబోతున్నట్లు బడ్జెట్ అంచనాలు పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు తల దించుకోవాలని విమర్శించారు. 2023-24 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. 19,884 కోట్ల ఆదాయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టుకుంటే, 2024-25కు గాను కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25,617 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అంటే రూ. 5,773 కోట్లు అదనంగా అంచనా వేసుకున్నారు. రూ. 2,760 కోట్లుగా ఉన్న బీర్లపై డ్యూటీని రూ. 3,500 కోట్లకు పెంచారు. లిక్కర్‌పై ఉన్న డ్యూటీని రూ. 11,031 కోట్ల నుంచి రూ. 15,500 కోట్లకు పెంచారు. అంటే బీర్లు, లిక్కర్ ధరలు రాబోయే రోజుల్లో భారీగా పెంచబోతున్నట్లు స్పష్టం చేశారని హరీశ్‌రావు తెలిపారు. బెల్ట్ షాపులు ఎత్తేస్తామని చెప్పి, రూ. 42వేల కోట్ల ఆదాయం తెచ్చుకునే ప్లాన్ చేస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

సీపీఆర్ పై శిక్షణ

వరంగల్, అక్షరదర్బార్ : వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సీపీఆర్ పై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ... వాయు మార్గము, శ్వాస ప్రసరణ , డిఫిబ్రిలేషన్, షాక్ మొదలగు వాటికి సీపీఆర్ చికిత్స చేసి ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ... అసమర్థంగా గుండె కొట్టుకున్నప్పుడు అపస్మారకస్థితికి చేరుకున్న వ్యక్తిని సీపీఆర్ టెక్నిక్ ద్వారా ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు.

గోదావరి ఉగ్ర రూపం

- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక
- 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం

అక్షరదర్బార్, భద్రాచలం: గోదావరికి మరోమారు వరద పోటెత్తింది. భద్రాచలం వద్ద పరవళ్లు తొక్కుతోంది. నీటి మట్టం 53 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరిలో వరద నీరు శనివారం ఉదయం నుంచి క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం 12 గంటలకు నీటిమట్టం 52 అడుగులు దాటింది. వరద నీరు పెరగడంతో కొన్ని గంటల్లోనే భద్రాచలం వద్ద నీటి మట్టం 53 అడుగులకు తాకింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మరోవైపు, ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో, ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటి మట్టం 13.75 అడుగులకు చేరుకుంది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాలువలు, కల్వర్టులకు ప్రజలు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మాట్లాడుతున్న అనంతుల రమేష్ గౌడ్

గీత కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించింది

మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆరోపించారు. శనివారం సర్వాపురం గ్రామంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్ లో కల్లు గీత వృత్తిదారులకు రూ.68 కోట్లు, నీరా ప్రాజెక్టు కోసం రూ.25 కోట్లే కేటాయించిందన్నారు. గీత కార్మికుల సంక్షేమ కోసం ఐదు వందల కోట్లు అవసరం కాగా అరవై ఎనిమిది కోట్లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత చెట్ల పెంపకం, నీరా పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్ సవరించి ఐదు వేల కోట్లు కేటాయించాలని, తాటి, ఈత చెట్ల పై నుంచి పడి చనిపోయిన, శాశ్వత వికలాంగత్వం పొందిన వారికి ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్ పాల్గొన్నారు.

వాసవీనగర్ లో మెహందీ సంబరాలు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ఆషాడ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని వాసవీ నగర్ లో మహిళలు శనివారం మెహందీ వేడుకలను సంబురంగా జరుపుకున్నారు. గ్రామానికి చెందిన పోల్సాని సునీత రావు నివాసంలో మహిళలంతా కలిసి గోరింట చెట్టుకు పూజలు చేసి ఒకరికొకరు మెహందీ పెట్టుకుని ఆహ్లాదంగా గడిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుడాల అరుణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, మహిళలు పాల్గొన్నారు.

మెహందీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

కలాం సేవలు చిరస్మరణీయం

మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, అక్షరదర్బార్ : భారత శాస్త్ర విజ్ఞాన గని భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పులి రజినీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కలాం కీర్తి అజరామరం అన్నారు. అణు ఆయుధ రూపకల్పనలో, క్షిపణుల తయారీలో ఆయన కృషి ప్రపంచానికే మార్గదర్భమైందన్నారు. కలాం జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, జానకీ రాములు, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, మాలకుమ్మరి పరుశురాములు, రాజు, రాజ్‌కుమార్, ఖలీల్, ఇస్మాయిల్, అనిల్, ప్రశాంత్, రాకేష్ యాదవ్, చాగంటి రమేష్, మహేష్, రఘు, వరుణ్, హరి కృష్ణ తరితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ..

అక్షర దర్బార్, సంగెం : సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కొనకటి రామక్క, వడ్డె మొగిలి పార్థివ దేహాలను శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వడ్డేపల్లి మనోజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చల్లా వెంట గీసుకొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, పసునూరి సారంగపాణి, గుండేటి బాబు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

నివాళుర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఫెర్టిలైజర్ సీడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా చంద్రశేఖర్

అక్షర దర్బార్, కాటారం : కాటారం మండల ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కవ్వాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అల్లాడి చంద్రమౌళి, కొత్త రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల అజయ్ కుమార్, కార్యదర్శులుగా తోట కోటీశ్వర్, దోమ భాస్కర్, కోశాధికారిగా బచ్చు ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా నిడిగొండ చెన్నకేశవ ఎన్నికయ్యారు. తన నియామకానికి కృషి చేసిన అసోసియేషన్ సభ్యులకు కవ్వాల శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాల విక్రయ నియంత్రణకు కలిసికట్టుగా కృషి చేయాలని శేఖర్ కోరారు.

అవార్డులను అందుకున్న ఉద్యోగులు

ప్రగతి చక్రం అవార్డుల పంపిణీ

అక్షర దర్బార్, హన్మకొండ: వృత్తిలో నైపుణ్యం ప్రదర్శించిన పలువురు ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను అందజేశారు. శనివారం హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరమ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీఎం మాట్లాడుతూ ఆర్టీసీకి అధిక ఆదాయం తెచ్చి సంస్థను మరింత ముందుకు తీసుకుపోవాలన్నారు. ఇంధనాన్ని పొదుపుగా వాడి డిపోను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతుల అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ వైజర్ నజియా సుల్తానా, మెకానిక్ సూపర్ వైజర్ చంద్రశేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు

నివాళులర్పిస్తున్న సుమంత్

కలాంకు నివాళి..

అక్షర దర్బార్, దుగ్గొండి : మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అ బ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా దుగ్గొండి అంబేద్కర్ యు వజన సంఘం నాయకుడు సుమంత్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొలుగూరి జన్ను, నితిన్, మగ్గం మురళి పాల్గొన్నారు



విద్యుత్ కట్‌కట!

- అనధికార కోతలపై ప్రజల్లో అసహనం
- చిన్న రిపేర్లకే గంటల తరబడి కట్
- తీవ్రంగా నష్టపోతున్న వ్యాపారులు
- ఇబ్బంది పడుతున్న సామాన్యులు
- కాటారం మండలంలో వేధిస్తున్న కరెంట్ కోతలు
- ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి
- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

అక్షర దర్బార్,కాటారం: ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ సరఫరా విషయంలో రాజీ లేకుండా రాష్ట్రంలో 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని చెబుతుంది. రిపేర్లు మినహాయిస్తే రెప్పపాటు క్షణాల్లో కూడా అనవసరంగా కరెంట్ సరఫరా ఆగకుండా ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని ప్రకటిస్తున్నారు.అటు ప్రతిపక్షాలు కరెంట్ సరఫరా విషయంలో ఆరోపణలు చేస్తున్న అవేమి పట్టించుకోకుండా కరెంట్ సరఫరా సజావుగా సాగుతున్నట్లుగా తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి చాలా సందర్భాల్లో చెప్పుతూ వస్తున్నారు. అయితే అందుకు భిన్నంగా కాటారం మండలంలో కరెంట్ సరఫరా విషయంలో కరెంట్ కోతలు తప్పట్లేదు. అధికారుల నిర్లక్ష్యమో లేక పైనుండి వస్తున్న ఆదేశాలానుసారమో తెలియదు కానీ నిత్యం కరెంట్ కోతలు మండల ప్రజలని తీవ్ర ఇబ్బందులు పెడుతుంది. దీనిపై విసుగు చెందుతున్న మండల ప్రజలు సోషల్ మీడియా ద్వారా తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ప్రతి చిన్న రిపేర్లకు గంటల వ్యవధిలో కరెంట్ కట్ చేస్తున్నారని చీమ చిటుక్కుమన్నా కరెంట్ కట్ చేస్తున్న పరిస్థితులు కాటారం మండలంలో చోటు చేసుకుంటున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

సోషల్ మీడియాలో సర్వత్రా విమర్శలు

కాటారం మండలం ఓ పక్క ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్బాబు సొంత మండలం కాగా ఐదు మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న కాటారం మండల కేంద్రంలోనే ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితేంటని చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వరంగల్ నుండి ఆర్థోపెడిక్ వైద్యులు నెలకోసారి వచ్చి విజిట్ చేసి పేషంట్స్ని చూస్తారు. అయితే చెట్లు కొట్టుట కోసం రిపేర్లు ఉన్నాయని ఉదయం 11 గంటలకు కట్ చేసిన కరెంట్ సాయంత్రం 4 దాటినా రాలేదు. దీంతో చేసేదేం లేక సదరు ఎక్రే నిర్వాహకుడు జనరేటరును కొనుగోలు చేసి పెట్టించుకున్నాడు. ఇలా చాలా వాణిజ్య వాపార కేంద్రాల్లో జనరేటర్లు సమకూర్చుకునే పరిస్థితి కాటారంలో చోటుచేసుకుంటుందని వ్యాపారులు వాపోతున్నారు. చిన్న చిన్న మైనర్ రిపేర్లున్నా గంటల వ్యవధిలో కరెంట్ కట్ చేస్తున్నారని దానికి సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యమే కారణమని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో అలెర్ట్గా ఉండాల్సింది పోయి కరెంట్ కోతలేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై గత పది రోజుల క్రితం ఓ వాట్సాప్ గ్రూపులో కోతలపై అధికారులను ప్రశ్నిస్తూ తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. కాగా కాటారంలో ధర్నా కార్యక్రమానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం

సిబ్బందితో మాట్లాడుతున్న బల్దియా కమిషనర్

విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదు

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- 1వ డివిజన్ లో క్షేత్రస్థాయి పర్యటన
- నిర్లక్ష్యం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఇద్దరు జావాన్లకు షోకాజ్ నోటీసులు

అక్షర దర్బార్, హనుమకొండ : పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఒకటో డివిజన్ పెగడపల్లి, ముచ్చర్ల, పలివేల్పుల విజయలక్ష్మి కాలనీతో పాటు కేయూ ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో పర్యటించారు. శానిటేషన్ పరిశీలనలో భాగంగా విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఇద్దరు జవాన్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డివిజన్లలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలని, కూలర్లు, టైర్లు కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సీ రాజయ్య, సీఎంహెచ్ వో డాక్టర్ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఏఈలు దొడ్డిపాటి హరికుమార్, రాగి శ్రీకాంత్, శానిటరీ ఇన్ స్పెక్టర్లు స్రవంతి, భాషా నాయక్, హెల్త్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలు, పోతరాజుల వేషాధారణలో బాలాజీ పాఠశాలల విద్యార్థులు

తెలంగాణ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి

- బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి
- బాలాజీ విద్యాసంస్థలో ఘనంగా మినీ బోనాలు

అక్షర దర్బార్, నర్సంపేట : తెలంగాణ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్లో, నర్సంపేట పట్టణంలోని అక్షర స్కూల్లో మినీ బోనాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అండ్రు రాజేంద్ర పసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థి దశలోనే తెలుసుకోవడం ఎంతో అవసరం అన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి బోనాలతో తరలిరావడం చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ డాక్టర్ వనజ, సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, సీఏఓ సురేష్, ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, అక్షర పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వేద పాఠశాలలో..

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మినీ బోనాల పండుగను శనివారం హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలను అలంకరించుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం విజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాలు నిర్వహించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునులు వేద, ప్రియాంక, సల్మా, కీర్తి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలో పాల్గొన్న శ్రీవేద విద్యార్థులు

కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న గ్రామస్తులు, వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడే 50 మంది నిరుపేదలకు ఈ శిబిరంలో పరీక్షలను నిర్వహించారు. కాగా వారిని సోమవారం సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి కరీంనగర్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి తెలిపారు. కార్యక్రమంలో కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్, సహాయకులు షంషేర్, ఫౌండేషన్ సభ్యులు బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నెన్నాల మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.